● నాకు తోడునీడైనవాడు
● మంత్రులతో పరిచయమున్నవాడు
● బ్యాంకులతో సంబంధం గలవాడు
● అన్నివిధాల అర్హత గలవాడు

# శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారి విజయం కావలికాల్వ సత్వర సాధనకత్యంతవసరం!

## 'కులం, బంధుత్వం చూడకండి; తాలూకా అభివృద్ధికాంక్షించండి'-శ్రీ ఏ.సి.

మాజీమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి ప్రవేశంతో కావలి కాంగ్రెస్ ఎన్నికలప్రచారం మంచిపట్టులో పడింది. కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ దశరథరామరెడ్డి పున్నత కాంగ్రెస్‌వర్గాలతో, మంత్రులతో పరిచయంగల వ్యక్తి అని, బ్యాంకులతో సంబంధం గలవాడని, తనకు కావలికాల్వ విషయంలో తోడునీడగా వుండగలవాడని, అలాంటి వ్యక్తి విజయం కావలికాల్వ సత్వరసాధనకు అత్యంతవసరమని, దశరథరామరెడ్డి గారిని గెలిపించి, కావలికాల్వకు త్వరలో ప్రారంభోత్సవం జరిపించుకోవలసిందని శ్రీ సుబ్బారెడ్డిగారు కావలి నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తిజేశారు.

కాంగ్రెస్‌ను పడగొడితే అధ్వాన్నమైన మిలిటరీపాలనో, లేక కమ్యూనిస్టు నియంతృత్వమో ఏర్పడతవని, అందువల్ల ప్రజలకు కాంగ్రెసే శరణ్యమనిచెప్తూ, కులాన్ని ఆధారంజేసుకొని ఓట్లిస్తే, అకులాన్ని ధ్వంసంజేసినవారౌతారని హెచ్చరించారు శ్రీ జి. సి. కొండయ్య.

తనకు విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తిజేస్తూ, తాను ఏ. సి. సుబ్బారెడ్డి వెంటవుండి, కావలితాలూకా అభివృద్ధికి నిరంతరం కృషిజేయగలనని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు చెప్పారు.

కావలి నియోజకవర్గంలో జరుగుచున్న ఉపఎన్నికలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ రేబాల దశరథరామరెడ్డికతుంగా కాంగ్రెసునాయకులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఎన్నికలప్రచారాని కుపక్రమించినతర్వాత ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. కాంగ్రెసు కార్యకర్తలలోను, ఓటర్లలోను నూతనోత్సాహం కలిగింది. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఈ నెల 4 నుండి 9 తేది వరకు కావలితాలూకాలో దాదాపు యిరవై ముఖ్యకేంద్రాలలో పంచరించి, బహిరంగసభలలో శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిని గెలిపించవలసినదిగా విజ్ఞప్తి జేశారు. శ్రీ సుబ్బారెడ్డిగారు ప్రసంగించిన సభలకు వందలు వేల సంఖ్యలో ప్రజలు విచ్చేసి, వారి ఎన్నికలసందేశం విన్నారు.

పాతనిద్రగుంట, కావలి, రుద్రకోట, గౌరవరం, కరమూరల, బోగోలు, కొత్తపల్లి, అన్నవరం, గట్టుపల్లి, చింతలపాళెం, తాళ్ళూరు, రామదల, బ్రాహ్మణ కావలి బహిరంగసభకు వచ్చారు. బ్రాహ్మణక్రాక, జలదంకి సభలకుగూడ వేలసంఖ్యలో ప్రజలు విచ్చేశారు.

ఆనాటిసభకు పార్లమెంటుసభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు. రాజకీయ పరిజ్ఞానంగల కావలిఓటర్లకు వారికి సుపరిచితులైన కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ దశరథరామరెడ్డిగారినిగురించి విశేషంగా తాను పరిచయంజేయ నవసరంలేదనిచెప్తూ, కాంగ్రెసుఅభ్యర్థిని గెలిపించి, కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడవలసినదిగా, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తిచేశారు.



కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ దశరథరామరెడ్డి

కావలితాలూకాకు ప్రాతినిధ్యం వహించగల అర్హత శ్రీ దశరథరామరెడ్డిగారికి గలదని కాబట్టి కాంగ్రెసుఅభ్యర్థి దశరథరామరెడ్డిని గెలిపించమని శ్రీ సుబ్బారెడ్డి కోరారు.

ఈ ఎన్నికలో ప్రతిపక్షాలవారు రకరకాల ప్రచారం చేస్తున్నారని, కొన్నిచోట్ల కులతత్వాన్ని రెచ్చగొడుతున్నారని, మరికొన్నిచోట్ల ఏ. సి. ని తిసికేసిన ప్రభుత్వాన్ని కదగొట్టమని చెప్తున్నారని, ఈ ప్రచారాలను నమ్మవద్దని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు గెలిస్తే తనకొకఓటు అదనంగా వస్తుందని, రాములుగెలిస్తే తనకేమీ ప్రయోజనంలేదు కదా అన్నారు శ్రీ సుబ్బారెడ్డి.

కావలితాలూకా అభివృద్ధికి ఎక్కువకృషి జరగలేదనే అభిప్రాయంవుందని, రైతులకిప్పటికి ప్రభుత్వం సహకరించిందని, కావలికాల్వ తవ్వక వస్తుందని, రైతులు రు 40 లక్షలు ఆశ్వయిచ్చుటకు ముందుకువస్తే కావలికాల్వను అమలుజరుపుటకు మంత్రివర్గం నిర్ణయించిందని శ్రీ సుబ్బారెడ్డి విశదీకరించారు. ఎకరాకు రు 10 లు మనదికాదనుకుంటే, మద్రాసులోని మణిముత్తారు ప్రాజెక్టువలెనే రు 40 లక్షలు సమకూర్చుకొని, ఈ కాల్వను రైతులు సాధించుకోవచ్చునని చెప్పారు. రైతులంగా కావలికాల్వకోసమే తాను రాజీనామా యిచ్చానేమోనన్నారు సుబ్బారెడ్డిగారు. రైతులనుండి బుణాలు సేకరించుటకు తనకు తీరికగల్గినదని చెప్పారు. కావలికాల్వకోసం తానెట్టూ కృషిచేస్తున్నానని, తనకు సహాయంగా శ్రీ దశరథరామరెడ్డివుంటే ఈ కాల్వను త్వరగా సాధించగలననే నమ్మకం

—రెండవ 9 వ పేజీలో

## కులాధారంగా ఓట్లిచ్చారా, అకులాన్ని ధ్వంసంజేసినవారౌతారు!

- శ్రీ జి. సి. కొండయ్య

## ఏ. సి. వెంటవుండి తాలూకా అభివృద్ధికి కృషిజేస్తాను

- శ్రీ రేబాల దశరథరామరెడ్డి

గ్రామ, బ్రాహ్మణక్రాక అగ్రహారం, జలదంకి, బుడంగుంట, మంగమూరు వంటి ఎక్కువ ఓటర్లు వున్న ముఖ్యగ్రామాలలో పర్యటించి బహిరంగసభలలో ప్రసంగించారు.

### కావలి

శ్రీ సుబ్బారెడ్డిగారు ఉపన్యసించిన ఎన్నికల సభలలోకెల్లా కావలి బహిరంగసభయే పెద్దదిగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సంక్షోభం, తత్ఫలితంగా వారు మంత్రిపదవికి రాజీనామా యిచ్చినతర్వాత ప్రజల ఎదుట రావడం ఇదే ప్రథమం కాబట్టి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఏమిమాట్లాడుతారో వినడానికని దాదాపు అయిదువేలమంది ప్రజలు

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు, బహిరంగ సభలో మాట్లాడుతూ, తాను కాంగ్రెసువాదిగా, సామాన్యమైన రైతుగా కాంగ్రెసు పక్షాన ఎన్నికలప్రచారానికి వచ్చానని చెప్పారు. కాంగ్రెసుతరఫున కావలితాలూకా నుండి ఎవరూ ముందుకురావడంవల్ల ఎవరిని అభ్యర్థిగా నిలబెడితే బాగుంటుందని కావలి తాలూకా ప్రముఖులందరితో సంప్రదించి శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిలబెట్టామని చెప్పారు. విద్యావంతులు, విజ్ఞానవంతులైన శ్రీ దశరథరామరెడ్డితో పోటీచేస్తున్న శ్రీ కల్లూరి రామకృష్ణయ్యను ఏ విధంగాను పోల్చలేము; కావున సభలో

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 ట.
బ్రాంచి:- 7, పారంగిపాళెంపిల తరాళ్ళవీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

అశోకా ఆమ్లా రత్నత్రయము...
అశోకా అమ్లాహెయిరాయిల్ - అశోకా అమ్లాపొమేడ్ - అశోకా అమ్లాబ్రిలియాంటైన్ - నల్లని కురులకు - చల్లని గుణమునకు సాటిలేనివని ప్రఖ్యాతిగాంచినవి.




విజయ కెమికల్స్... మద్రాసు-7.
ప్రతిచోట్లనమ్మబడును ఏజెంట్లు కావలెను - వివరములకు వ్రాయుడు

